بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 20.01.2023 (Telugu)**

# బుర్కీనాఫాసు దేశములోని మహ్దీఆబాద్ గ్రామములో 9 మంది అహ్మదీయుల అమరత్వ విషాద సంఘటన ప్రస్తావనతో పాటు అమరుల గొప్ప స్థాయి, పరిస్థితులకై దుఆ పిలుపు

హుజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 20.01.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ
نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అల్ బఖరహ్ అధ్యాయపు 155,156వ సూక్తులను పఠించి వాటి అనువాదము వినిపించిన తర్వాత ఇట్లనిరి. అల్లాహ్ తఆలా మార్గములో ప్రాణములను త్యాగము చేసిన వారి గురించి గల అల్లాహ్ తఆలా ఈ ఆదేశము ప్రకారము వారు మృతులు కాదు సజీవులని ఈ సూక్తుల ద్వారా తెలుస్తుంది. గత వంద సంవత్సరముల కంటే అధిక కాలము నుండి అహ్మదియ్య జమాఅత్‌లో అల్లాహ్ తఆలా మార్గములో ప్రాణములు అర్పించబడుతున్నవి. ఈ అమరులు గొప్ప స్థాయి పొందడం, వారి అంతస్తులు పెరుగుతూ పోవడంతో పాటు ఈ ప్రపంచములో కూడ సదా కొరకు వారి పేర్లు ప్రకాశిస్తుండును. అల్లాహ్ తఆలా మార్గములో వారు ప్రాణాలు అర్పించుట వారి కొరకే కాక జమాఅత్ జీవితము కొరకు కూడ కారకులైరి. మిగిలిన ప్రజల జీవితము, అభివృద్ధి కొరకు కారకులైన వారు వీరే. కావున వారు మృతులు ఎలా కాగలరు.

అహ్మదియ్య జమాఅత్‌లో ప్రాణాలు అర్పించు ఈ పరంపర హుజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం కాలములో హుజ్రత్ సాహిబ్జాద సయ్యద్ అబ్దుల్లతీఫ్ (రజి) త్యాగముతో ప్రారంభమైనది. ప్రాణ త్యాగ సౌభాగ్యము మొదట్లో అఫ్ఘానిస్తాన్, ఆసియా ఉపఖండ అహ్మదీయులకు లభించినది. 2005వ సం॥లో అఫ్రికాలోని ఒక దేశము కాంగోలో ఒక అహ్మదీ కేవలం జమాఅత్ కొరకు మాత్రమే తన ప్రాణమును త్యాగము చేసెను. కాని కొద్ది రోజుల క్రితం బుర్కీనాఫాసూలో అఫ్రీకన్ అహ్మదీయులు ప్రేమానురాగ, విశ్వాస, నమ్మకముతో నిండిన సాటిలేని ఉదాహరణ చూపించిరి. మీరు హుజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) సత్యమును నిరాకరించినచో మిమ్ములను ప్రాణాలతో విడిచి పెడ్తామని వారికి అవకాశము ఇవ్వబడెను. కాని పర్వతముల కంటే దృఢమైన విశ్వాసము కలిగివున్న వీరు ఏదో ఒక రోజు ప్రాణము పోవును కావున మేము ప్రాణాలను రక్షించుకొనుటకు విశ్వాసమును అమ్ముకోలేమని సమాధానమిచ్చిరి. ఏ సత్యమును మేము చూచినామో దానిని విడిచి పెట్టలేము. ఇలా ఒకరి తర్వాత మరొకరు తమ ప్రాణాలను త్యాగము చేస్తూ పోయిరి. వారి భార్యా పిల్లలు ఈ దృశ్యమును ప్రత్యక్షముగా తిలకిస్తుండిరి. కాని ఏ ఒక్కరు కూడ అల్లరి చేయలేదు.

హుజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం హయాంలో సాహిబ్జాద అబ్దుల్లతీఫ్ షహీద్ (రజి) త్యాగము తర్వాత అహ్మదియ్య ప్రపంచములో త్యాగముల ఒక నూతన చరిత్రను వీరు సృష్టించారు. వీరు తమ ఇహలోక జీవితమును త్యాగము చేసి శాశ్వత జీవితమును పొందినారు. వీరు ప్రాణము, ధనము, సమయమును త్యాగము చేస్తామని చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చినారు. తర్వాత వచ్చినను ముందటి వారిని దాటి పోయారు. తన మార్గములో ప్రాణ త్యాగము చేయువారి కొరకు అల్లాహ్ తఆలా అందించిన

శుభవార్తలకు వీరిలోని ప్రతి ఒక్కరిని వారసులను చేయు గాక!

వివరముల ప్రకారము బుర్కీనాఫాసూలోని ఒక నగరము డోరీ అని వున్నది. ఇక్కడే మహ్దీఆబాద్ అనే క్రొత్త గ్రామము ఏర్పడినది. 11 జనవరి తేదీన తొమ్మిది (9) మంది అహ్మదీయులను ఇషా నమాజ్ సందర్భమున మస్జిద్ ఆవరణలో నమాజ్‌కు వచ్చిన మిగతా ప్రజల సమక్షములో అహ్మదియ్యత్‌ను నిరాకరించనందుకు ఒక్కొక్కరిని కాల్చి అమరులుగా మార్చినారు. ఆయుధములు ధరించిన ఎనిమిది మంది మస్జిద్‌కు వచ్చిరి. అహ్మదియ్య మస్జిద్‌కు రాక ముందు అక్కడికి సమీపములోనే వున్న వహాబీల మస్జిద్‌లో మగ్రిబ్ నుండి ఇషా వరకు వారు సమయము గడిపిరి. కాని అక్కడ ఎవరికి ఎలాంటి నష్టము కలిగించ లేదు. వీరు అహ్మదియ్య మస్జిద్‌కు వచ్చినప్పుడు ఇషా అజాన్ అవుతుండెను. అజాన్ తర్వాత ముఅజ్జిన్‌తో ఇట్లు ప్రకటన చేయించిరి. కొందరు వ్యక్తులు వచ్చినారు. వారు కొన్ని విషయములు చర్చించనున్నందున సభ్యులు త్వరగా మస్జిద్‌కు రాగలరు. కావున కొందరు చేరుకొనిరి. ఈ సాయుధ వ్యక్తులు అహ్మదియ్య జమాఅత్ విశ్వాసముల గురించి ఇమామ్ అల్‌హాజ్ ఇబ్రాహీమ్ బుద్గా గారితో చాలా ప్రశ్నలు అడిగిరి. మేము ముస్లిములము, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసిస్తాము, మేము అహ్మదియ్య సంస్థకు చెందినవారము, హజ్రత్ ఈసా అలైహిస్సలాం మృతి చెందినారు. హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) గారే ఇమామ్ మహ్దీ అని ఇమామ్ గారు సమాధానమిచ్చిరి.

అహ్మదీయులు పచ్చి అవిశ్వాసులని ఉగ్రవాదులనిరి. అనంతరం ప్రక్కనున్న కుట్టు శిక్షణ కేంద్రము లోని హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ), ఉత్తరాధికారుల చిత్ర పటముల గురించి అడిగినారు. ఇమామ్ గారు ఒక్కొక్క చిత్రము గురించి పరిచయం చేయించారు. మసీహ్ మౌఊద్ (అ) ప్రకటన బూటకమని ఉగ్రవాదులనిరి. నవూజుబిల్లాహ్. అనంతరం నమాజ్ కొరకు మస్జిద్‌లో వున్న సుమారు 70 మందిని వయసును బట్టి పిల్లలను, యువకులను, వయోజనులను విడదీసి గుంపులుగా వేరు వేరు చేసిరి. పది లదా పన్నెండుగురు స్త్రీలు కూడ వుండిరి. అన్సర్ (వయోజనుల)ను మస్జిద్ ఆవరణలోకి రావలెనని అనిరి. ఒక వికలాంగుడు కూడ వుండెను. అతను సైతం వస్తుండగా నువ్వు దేనికి పనికి రావు. నువ్వు మస్జిద్‌లోనే వుండమని అతణ్ణి వారు వారించిరి. మిగతా సభ్యులను మస్జిద్ ఆవరణలోకి తీసుకొని వచ్చిరి. అహ్మదియ్యత్‌ను నిరాకరించినచో ప్రాణ భిక్ష పెట్టుతామని ఇమామ్ గారికి చెప్పిరి. నా తల నరికినా నేను అహ్మదియ్యత్‌ను వీడనని ఇమామ్ గారు సమాధానమిచ్చిరి. ఉగ్రవాదులు వారిని నేలపై పడుకోబెట్టి వారి మెడపై కత్తి పెట్టి వధించుటకు ప్రయత్నించిరి. నన్ను నిలబెట్టి చంపండని వారనగా ఉగ్రవాదులు వారిని కాల్చి చంపి. షహీద్ చేసిరి.

మిగతా సభ్యులు భయపడి మా మాట ఒప్పుకుంటారని ఉగ్రవాదులు భావించిరి. కనుక మరొక వయోజనుణ్ణి పిలిచి అహ్మదియ్యత్‌ను నిరాకరిస్తావా లేక చనిపోతావా అని అడిగిరి. అహ్మదియ్యత్‌ను వీడలేనని వారు కూడ జబాబిచ్చిరి. కావున వారి తలపై కాల్పులు జరిపి వారిని కూడ షహీద్ చేసిరి. ఇలా మిగతా సభ్యులను కూడ పిలిచి ఒక్కొక్కరిని షహీద్ చేసిరి. ఏ ఒక్కరు కూడ ఎలాంటి బలహీనతను ప్రదర్శించలేదు, అహ్మదియ్యత్‌ను నిరాకరించలేదు. ఒక్కరి విశ్వాసము కూడ తొణికిసలాడలేదు. అందరు ఒకరిని మించి మరొకరు నమ్మకము, విశ్వసనీయత, ధైర్యమును ప్రదర్శించి, అల్లాహ్ తఆలా ఆస్థానములో ప్రాణాలను అర్పించారు. ప్రతి షహీద్‌పై మూడు కాల్పులు జరిపినారు. వీరిలో ఇద్దరు కవల సోదరులుగా వుండిరి.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం "తజ్కిరతుష్షహాదతైన్" రచనలో సాహిబ్జాద అబ్దుల్లతీఫ్ షహీద్ (రజి) ను ప్రస్తావిస్తు ఇట్లనిరి. అల్లాహ్ తఆలా అనేకులను వారికి బదులుగా నిలబెట్టును. కావున నేడు ఆఫ్రికా వాసులు ఆ ఉదాహరణ చూపినారని, బదులుగా నిలచు హక్కు నెరవేర్చినారని మనము సాక్ష్యమిస్తున్నాము.

ఈ ఉగ్రవాద చర్య పూర్తిగా గంటన్నర వరకు కొనసాగినది. మిగతా సభ్యులు ఎంత క్షోభ,

బాధకు గురైనారో అంచనా వేయవచ్చును. వారి సమక్షములో వారి ప్రియులు షహీద్ చేయబడిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడు సంక్షిప్తంగా ఈ అమరుల జీవిత సంఘటనలను ప్రస్తావింతును. తద్వారా వారి విశ్వాస దృఢత్వము తెలుస్తుంది.

**(1) ఇమామ్ అల్‌హాజ్ ఇబ్రాహీమ్ బుద్గా గారు:** ఇమామ్ గారు ఈ ప్రాంతములో అందరికంటే పెద్ద వహాబీ ఇమామ్‌గా పేరు పొందిరి. ఇమామ్ గారు గొప్ప విద్యావంతులు. ఈ ప్రాంత ప్రజలు తమాషెఖ్ తెగస్తులు. వీరు తమాషెఖ్ భాషా పండితులు. అహ్మదియ్యత్‌లో ప్రవేశించకముందు అనేక గ్రామాల చీఫ్‌గా వుండిరి. ఈ ప్రాంత పెద్ద పెద్ద విద్యావంతులు వీరి వద్ద కూర్చొనడమును తమకు గర్వకారణంగా భావించేవారు. 1998 సం॥లో డోరీలో అధికారికంగా అహ్మదియ్య మిషన్ ఏర్పడిన విషయము ఇమామ్ గారికి తెలిసినది. కనుక ఏడుగురు సభ్యులతో కలిసి మిషన్ హౌజ్ వచ్చిరి. చాలా పరిశోధన తర్వాత బైఅత్ చేసిరి. అర్థము చేసుకున్న తర్వాత సత్యమును స్వీకరించిరి. అనంతరం అద్భుత త్యాగ ప్రమాణమును నెలకొల్పిరి. నిర్భయంగా ప్రచారము చేసేవారు, విశ్వాసపాత్రులైన అహ్మదీగా వుండిరి. వారి ప్రయత్నముల వలన ఈ ప్రాంతములో అహ్మదియ్యత్ వ్యాపించెను. తద్వారా అనేక జమాఅత్‌లు ఏర్పడెను. ప్రచార పిచ్చి వుండెను. హత్యా బెదిరింపులు ఎదురైనను తమ కృషిని వీడలేదు. ఖిలాఫత్‌తో కూడ అనంత విశ్వసనీయ సంబంధముండెను. ప్రజల పట్ల ఎంతో సత్ప్రవర్తనతో వ్యవహరించేవారు. ఇతరుల కొరకు త్యాగము చేయుట వారి ప్రత్యేక లక్షణం. ఈ ప్రాంత ప్రజలు వారిని చాలా గౌరవించేవారు. ప్రతి ధన త్యాగములో అందరికంటే ముందుగా వారు స్వయంగా త్యాగము చేసేవారు. జమాఅత్ అన్ని రకాల కార్యాక్రమాలలో అహమహమికతో పాల్గొనేవారు.

**(2) అల్‌హసన్ అగ్మానీయేల్ గారు:** వృత్తి రీత్యా వ్యవసాయదారులు. 1999వ సం॥లో అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. బైఅత్ చేసినప్పటి నుండి వినమ్రత, విశ్వసనీయతలో ప్రగతి సాధిస్తు పోయిరి. క్రమం తప్పకుండా నమాజులకు వచ్చేవారు, తహజ్జుద్ సలుసేవారు. జమాఅత్ కొరకు ప్రాణము, ధనము, సమయమును వీరు అసాధారణ రీతిలో త్యాగము చేశారు.

**(3) హుసేనీ అగ్మాలియేల్ గారు:** 1999వ సం॥లో బైఅత్ చేసిరి. తమ గ్రామములో ఆరంభ అహ్మదీయులలో వీరొకరు. ప్రస్తుతం జయీమ్ అన్సారుల్లాహ్‌గా సేవలందిస్తుండిరి. వీరి కవల సోదరుడు అల్‌హసన్ అగ్మానియేల్ గారు కూడ ఈ సంఘటనలో అమరులైనారు. ఇద్దరు సోదరులు ఒకే రోజు ఈ ప్రపంచములోకి వచ్చారు, ఒకే రోజు వెళ్లిపోయారు.

**(4) హమీదు అగ్ అబ్దుర్రహ్మాన్ గారు:** వృత్తి రీత్యా వ్యవసాయదారులు. 1999వ సం॥లో బైఅత్ చేసిరి. నిష్కల్మషమైన మనస్కులు, మృదుస్వభావి. జమాఅత్ కార్యక్రమాలలో ముందు వరుసలో వుండేవారు. ఇమామ్ గారికి కుడి భుజంగా సహకరించేవారు.

**(5) సుల్వె అగ్ ఇబ్రాహీమ్ గారు:** వృత్తి రీత్యా వ్యవసాయదారులు. సామూహిక నమాజ్‌కు కట్టుబడి వుండేవారు. క్రమం తప్పకుండా చందా చెల్లించేవారు. విద్యావంతులు, ధార్మిక, విజ్ఞానపరమైన చర్చలు జరిపేవారు. చలా మంచి స్వభావికులు. ప్రతి ఒక్కరితో ఉపకారముతో వ్యవహరించుట వారి లక్షణం.

**(6) ఉస్మాన్ అగ్ సూదే గారు:** మహ్దీఆబాద్ మస్జిద్ నిర్మాణములో ముందు వరుసలో పాల్గొనిరి. నమాజులు సలుపేవారు, తహజ్జుద్ క్రమం తప్పకుండా చదివేవారు. చాలా వినమ్రులు. దుఆ కొరకు క్రమం తప్పకుండా నాకు ఉత్తరములు వ్రాసేవారు.

**(7) అగాలీ అగ్మాగోయేల్ గారు:** తమ తండ్రి గారితో కలిసి 1999వ సం॥లో అహ్మదియ్యత్ స్వీకరించిరి. వృత్తి రీత్యా వ్యవసాయదారులు. చాలా వినమ్రులైన అహ్మదీయులు. నమాజులు, చందాలలో ఎంతో అహమహమికతో పాల్గొనేవారు.

**(8) మూసా అగ్ ఇద్రాహీ గారు:** వ్యవసాయము చేసేవారు. తహజ్జుద్, నమాజులు క్రమం తప్పకుండా సలుపేవారు. దైవ స్మరణలో సమయము గడిపేవారు. వీరొక వినమ్రులైన అహ్మదీ అభిమాను

లుగా ఆదర్శవంతులు. నాకు క్రమం తప్పకుండా దుఆ కొరకు ఉత్తరములు వ్రాసేవారు.

**(9) అగోమా ఆగ్ అబ్దుర్రహ్మాన్ గారు:** అమరులలో అందరికంటే పిన్న వయస్కులు. 1999వ సం॥లో 20 సంవత్సరముల వయసులో అహ్మదియ్యత్ స్వీకరించిరి. అనంతరం జమాఅత్‌తో వినమ్రత, విశ్వసనీయతలో ప్రగతి చెందిరి. ఎంతో వినమ్రులైన, అభిమాన అహ్మదీయులు. ఎలాంటి సంకోచమునకు గురికాకుండా నేనే నాయిబ్ ఇమామ్ అని ఉగ్రవాదులకు చెప్పిరి. ఎనిమిది మందిని షహీద్ చేసిన తర్వాత అందరికంటే చిన్నగా వున్నను ఇట్లు ధైర్యముతో సమాధానమిచ్చిరి. ఏ మార్గములో నా పెద్దలు ప్రాణ త్యాగం చేశారో నేను త్యాగము చేయుటకు సిద్ధముగా వున్నాను. ఉగ్రవాదులు వారిని అతి క్రూరంగా కాల్చి షహీద్ చేశారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రతి ఒక్కరి పేరుతో ఆగ్ అనే పదము వున్నది. ఈ పదమునకు అర్థము 'కుమారుడు'. నిశ్చయముగా వీరు అహ్మదియ్యత్‌లో ప్రకాశిస్తున్న నక్షత్రములు. తమ వెనుక గొప్ప ఆదర్శమును వీడినారు. అల్లాహ్ తఆలా వారి సంతానమును కూడ విశ్వాసము, నమ్మకములో పెంచుగాక! అల్లాహ్ తఆలా వీరి కుటుంబ సభ్యులకు సహనము, ధైర్యము కల్పించుగాక! ఏ ఉద్దేశము కొరకు వీరి పెద్దలు ప్రాణాలను అర్పించినారో దానిని అర్థము చేసుకొనుటకు వీరిని అనుగ్రహించుగాక!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అమరుల కుటుంబములను ఆదుకొనుటకు, వారిని వారి కాళ్లపై నిలబెట్టుటకు నాలుగవ ఖిలాఫత్ కాలములో **సయ్యద్నా బిలాల్ ఫండ్** స్థాపించబడెను. దానిని అమరుల ఖర్చులకు వినియోగిస్తారు. అమరుల కొరకు చందాలు ఇవ్వదలచిన వారు ఈ ఫండ్‌లో చెల్లించగలరు. ఇది ఆయా అమరులపై ఉపకారము కాదు. వాస్తవానికి వారి అవసరాలను తీర్చుట, వాటిని పూర్తి చేయుట మన కర్తవ్యము.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఒక పంక్తిని వినిపించిన తర్వాత హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ ప్రాణ త్యాగధనులు ఈ పరీక్షలో ఉత్తీర్ణులైనారు. ఇక వెనుక వున్న వారి వంతు వచ్చినది. విశ్వాసము, నమ్మకముపై స్థిరంగా వుండుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! అల్లాహ్ తఆలా ఆయా అమరుల స్థాయిని పెంచుగాక! ఫలములను అందించుగాక! తద్వారా హహో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధన ప్రపంచములో వ్యాపిస్తున్నట్లు మనము తిలకింతుము గాక!

చివరలో అమరుల పరోక్ష అంత్యక్రియ ప్రార్థనతో పాటు డాక్టర్ కరీముల్లాహ్ జేర్వీ గారి మరియు వారి సతీమణి గౌ॥ అమ్తుల్లతీఫ్ జేర్వీ ఆఫ్ అమెరికా గారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని హుజూరె అనర్ ప్రకటించిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ

اَعْمَالِنَا مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ،

عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ يَعِظُكُمْ

لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*